# ప్రత్యేక (బడ్జెట్) సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక (బడ్జెట్) సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశమును చర్చించుటకుగాను ది.22-02-2016 సోమవారము ఉదయము గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, | సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ. తేది: 05-02-2016. | విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/538- విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు 2015-2016వ సంవత్సరమునకు సంబంధించిన రెవిన్యూ ఆదాయములు, ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2016-2017వ సంవత్సరమునకు సంబంధించిన రెవిన్యూ ఆదాయములు, రెవిన్యూ ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క బడ్జెట్ అంచనాలు తయారు చేయబడి స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు సమర్పించడమైనది.

స్థాయీ సంఘం వారు వారి తీర్మానం నెం.1/372, తేది: 03-02-2016 నందు కొన్ని సవరణలతో 2015-2016 సం.నకు సంబంధించిన సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2016-2017వ సంవత్సరమునకు సంబంధించిన రెవిన్యూ ఆదాయములు మరియు రెవిన్యూ ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క డ్రాఫ్ట్ బడ్జెట్‌ను ఆమోదించియున్నారు. కావున సదరు డ్రాఫ్టు బడ్జెట్‌ను కౌన్సిల్ వారి ఆమోదం కొరకు సమర్పించడమైనది.

(ఆర్.సి.బి19-146504/2015)

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు,
నకలు:- మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, అందరు శాఖాధిపతులకు మరియు సూపరింటెండెంట్లుకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

## ది.22-02-2016 సోమవారము ఉదయము గం.10.30ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక (బడ్జెట్) సర్వ సభ్య సమావేశపు తీర్మానము

**సభ్యుల హాజరు**

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీమతి పిన్నమనేని శివరంజని.
3. శ్రీమతి అపర్ణ దేవినేని
4. శ్రీ బొప్పన భవకుమార్
5. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
6. శ్రీమతి షేక్ సహేరా బాను
7. శ్రీ జాస్తి సాంబశివరావు
8. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
9. శ్రీమతి కొత్త రమాదేవి
10. శ్రీ చెన్నుపాటి గాంధి
11. శ్రీ కావటి దామోదర రావు
12. శ్రీ మద్దా శివ శంకర్
13. శ్రీమతి చోడిశెట్టి సుజాత
14. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
15. శ్రీమతి వీరమాచనేని లలిత
16. శ్రీమతి కోసూరు శైలజ
17. శ్రీ నెలిబండ్ల బాలస్వామి
18. శ్రీ గొరిపర్తి వెంకట నరసింహారావు
19. శ్రీ చందన సురేష్
20. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు
21. శ్రీ గుండారపు హరిబాబు
22. శ్రీ షేక్ హబీబుల్లా
23. శ్రీ యేదుపాటి రామయ్య
24. శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి
25. శ్రీమతి గుర్రం కనకదుర్గ
26. శ్రీమతి నాగోతి నాగమణి
27. శ్రీమతి కొరికాని అనురాధ
28. శ్రీ వెణుతురిమిల్లి హరనాధ స్వామి
29. శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ
30. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
31. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
32. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
33. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారీ
34. శ్రీ షేక్ ఆసిఫ్
35. శ్రీమతి పైడిమాల సుభాషిణి
36. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
37. శ్రీమతి కొండపల్లి అనసూయ
38. శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్
39. శ్రీ ఆత్కూరి రవికుమార్
40. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
41. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
42. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
43. శ్రీ బుల్లా విజయ కుమార్
44. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
45. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
46. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
47. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
48. శ్రీమతి పైడి తులసి
49. శ్రీమతి అవుతు శ్రీ శైలజ

<u>కో- ఆప్టెడ్ సభ్యులు</u> :

1. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
2. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు</u> :

1. శ్రీ గద్దే రామ్మోహన్, ఎం.ఎల్.ఏ.,
   విజయవాడ తూర్పు నియోజకవర్గము.
2. శ్రీ పి.జె. చంద్రశేఖర రావు, ఎం.ఎల్.సి.,

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

**<u>సంతాప తీర్మానములు:</u>**

1) కె.వి. కృష్ణారావు గా చిరపరిచితులైన కొటికలపూడి వెంకట కృష్ణారావు గారు 1923, జులై 16వ తేదీన విజయవాడలో జన్మించినారు. 1942వ సంవత్సరము ఆగస్టు 9వ తేదీన యువ అధికారిగా భారత సైనిక దళానికి ముఖ్య అధికారిగా పనిచేసియున్నారు. వీరు పదవీ విరమణ అనంతరము 1989, 1993లో రెండుసార్లు జమ్ము అండ్ కాశ్మీర్ గవర్నరుగా మరియు ఈశాన్య రాష్ట్రాలైన నాగాలాండ్, మణిపూర్, త్రిపుర రాష్ట్రాలకు గవర్నరుగా పనిచేసియున్నారు. అటువంటి కృష్ణారావు గారు తన 92వ ఏట 2016వ సంవత్సరము జనవరి 30వ తేదీన భారతదేశ రాజధాని ఢిల్లీలో పరమపదించినారు. వారి అకాల మరణానికి చింతిస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని విజయవాడ నగరపాలక సంస్థ తరపున తెలియచేయుచున్నాము.

2) భారతదేశ సరిహద్దు ప్రాంతమైన సియాచిన్‌లో ఈ నెల 3వ తేదీన ఆకస్మికంగా మంచు లోయలలో కూరుకుపోయి మరణించిన మద్రాసు రెజిమెంటు దళానికి చెందిన 10మంది సైనికులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కర్నూల్ జిల్లా పార్నేపల్లి నివాసి ముస్తాక్ అహ్మద్ గారు ఒకరు. వీరితోపాటుగా కర్ణాటక రాష్ట్రమునకు చెందిన సైనికులు హనుమంతప్ప గారు 6 రోజులపాటు మంచులోయలోనే ఉండిపోయి తదుపరి కోమాలో ఉండి మృత్యువుతో పోరాడి వీర మరణము పొందినాడు. వీరితోపాటుగా మిగిలిన 8 మంది వీర సైనికుల అకాల మరణానికి చింతిస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబములకు ప్రగాఢ సానుభూతిని విజయవాడ నగరపాలక సంస్థ తరపున తెలియచేయుచున్నాము.

**తీర్మానము నెం.538 :**

విజయవాడ నగరపాలక సంస్థ యొక్క 2015-2016వ సంవత్సరమునకు సంబంధించిన రెవిన్యూ ఆదాయములు, ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2016-2017వ సంవత్సరమునకు సంబంధించిన రెవిన్యూ ఆదాయములు, రెవిన్యూ ఖర్చులు మరియు క్యాపిటల్ ఆదాయ వ్యయముల యొక్క అంచనాలు స్థాయీ సంఘము వారిచే ఆమోదించబడిన తదుపరి కౌన్సిల్ వారి ముందుంచగా చర్చించి, ఈ క్రింది సభ్యులు సూచించిన సవరణలతో డ్రాఫ్టు బడ్జెట్‌ను ఏకగ్రీవముగా ఆమోదించటమైనది.

**సవరణలు**

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు మరియు టి.డి.పి. ఫ్లోరు లీడరు గారు ఈ క్రింది సవరణ ప్రతిపాదనను ప్రవేశపెట్టగా శ్రీ వెణుతురిమిల్లి హరనాధ స్వామి, 33వ వార్డు మెంబరు, శ్రీ కొణపర్తి వెంకటేశ్వరరావు, 38వ వార్డు మెంబరు మరియు శ్రీ చెన్నుపాటి గాంధీ, 13వ వార్డు మెంబరు గార్లు బలపరిచినారు:-**

- పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య స్టేడియమునకు బడ్జెట్ కేటాయించనందున రూ.50.00 లక్షలు కేటాయించి సవరించవలసినదిగా కోరినారు (పేజి నెం.89).

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు వై.ఎస్.ఆర్.సి.పి., ఫ్లోరు లీడరు గారు ఈ క్రింది సవరణ ప్రతిపాదనలను ప్రవేశపెట్టగా శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబరు గారు బలపరిచినారు.**

- నగరంలో పార్కులకు రూ.5.00 లక్షలకు బదులుగా రూ.20.00 లక్షలు కేటాయించి సవరించవలసినదిగా కోరినారు (పేజి నెం.42).
- నగరంలో టాయిలెట్స్, దోభీ ఘాట్‌లకు రూ.25.00 లక్షలకు బదులుగా రూ.50.00 లక్షలు కేటాయించి సవరించవలసినదిగా కోరినారు (పేజి నెం.50).
- నగరపాలక సంస్థ స్కూళ్లలో టాయిలెట్స్ నిర్మాణాలకు సవరించిన బడ్జెట్ నందు రూ.10.00 లక్షలు మరియు బడ్జెట్ అంచనాల నందు రూ.20.00 లక్షలు కేటాయించి సవరించవలసినదిగా కోరినారు (పేజి నెం.47).

- కుట్టు శిక్షణా కేంద్రాలకు రూ.5.00 లక్షలకు బదులుగా రూ.25.00 లక్షలు కేటాయించి సవరించవలసినదిగా కోరినారు (పేజి నెం.86).
- దోమల నివారణకు కోటి రూపాయలకు బదులుగా రూ.1.25 కోట్లను కేటాయించి సవరించవలసినదిగా కోరినారు (పేజి నెం.46).
- ఈత కొలను నిర్వహణకు లక్ష రూపాయలకు బదులుగా మూడు లక్షల రూపాయలు కేటాయించి సవరించవలసినదిగా కోరినారు (పేజి నెం.43).

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు ఈ క్రింది సవరణ ప్రతిపాదనను ప్రవేశపెట్టగా శ్రీ బొప్పన భవకుమార్, 3వ వార్డు మెంబరు మరియు శ్రీ మద్దా శివశంకర్, 16వ వార్డు మెంబరు గార్లు బలపరిచినారు:-**

2015-16వ సంవత్సరమునకుగాను నగరపాలక సంస్ద బడ్జెట్ నగరపాలక సంస్థ స్కూళ్లకు ఆట వస్తులకు, టయిలెట్స్‌కు రూ.10.00 లక్షలు కేటాయించడం జరిగినది.

- ఈ 2016-2017 బడ్జెట్‌లో స్కూళ్ళు, ఆట వస్తువులకు, టాయిలెట్స్‌కు నిధులు కేటాయించనందున, 20 లక్షల రూపాయలు కేటాయించి సవరించవలసినదిగా కోరినారు (పేజి నెం.47).

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారు ఈ క్రింది సవరణ ప్రతిపాదనలను ప్రవేశపెట్టగా శ్రీమతి వీరమాచనేని లలిత, 19వ వార్డు మెంబరు మరియు శ్రీమతి అవుతు శ్రీశైలజ, 59వ వార్డు మెంబరు గార్లు బలపరిచినారు:-**

- నగరంలో మహిళా కుట్టు శిక్షణా కేంద్రాలకు రూ.5.00 లక్షలకు బదులుగా రూ.25.00 లక్షలు కేటాయించి సవరించవలసినదిగా కోరినారు (పేజి నెం.86).
- మలేరియా, దోమల నివారణా మందుల కొరకు రూ.7.00 లక్షల నుండి రూ.20.00 లక్షలు కేటాయించి సవరించవలసినదిగా కోరినారు (పేజి నెం.46).

***

**పై తెలిపిన గౌరవ సభ్యులు 2016-17 బడ్జెట్ నందు తక్కువ మొత్తము కేటాయించిన పద్దులను హెచ్చింపులతో సూచించిన సవరణలను సవరించుటకు కౌన్సిల్ వారు ఆమోదించినారు.**

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రము గం.4.30 ని.లకు సమావేశము ముగిసినది.**

సం./- వి. సుధాకర్,
సెక్రటరీ ఇన్‌ఛార్జి మరియు
మేనేజరు i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు //

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.